

అమృతం కురిసిన రాత్రి

వీరభద్రరావ పబ్బి

బయట విపరీతంగా వాన కురుస్తోంది. మధ్య మధ్య పిడుగులు శబ్దం. వాలు కుర్చీలో పడుకున్నాను. చలివేస్తోంది. చేతిలో 'అమృతం కురిసిన రాత్రి' పుస్తకం. తిలక్ అనుభూతి వాదంలో చలికాగుతున్నాను

ఇంటిలో ఏకాంతం భరించరానిదిగా ఉంది. భాను పుట్టింటికి పురుటికెళ్ళింది. మరొక ఇరవై రోజుల్లో పురుడు వస్తుందని అంచనా. తను వెళ్ళిన ఇరవై రోజుల్నుంచి హోటల్ భోజనం. పేకాట, సినిమాలు, స్నేహితులతో కాలక్షేపం... రెండు రోజులు ఉత్తరం రాకపోతే మనసు భానుమీదకి, ఆమె ఆరోగ్యంమీదకి మరలుతుంది. ఆమె వెళ్ళేప్పుడు 'ఆడపిల్ల కావాలి.' అని చెవిలో చెప్పాను. నవ్వుకుంది, 'మరి బాబు తమ్ముడంటున్నాడు' అని నవ్వింది. ఆ నవ్వు, గుంటలుపడ్డ చెక్కిళ్ళు, వాలు కన్నులచాటున దాగిన సిగ్గు తెరలు — ఇంకా నాకు జ్ఞాపకం ఉన్నాయి.

"అమృతం కురిసిన రాత్రి
అందరూ నిద్రపోతున్నారు —
నేను మాత్రం......"

తిలక్ కవిత్వంలో అక్షర సమూహం నవ్వుతాయి — నవ్విస్తాయి. ఏడుస్తాయి — ఏడిపిస్తాయి. ముందుకి సాగలేకపోతున్నాను. ఆగి నిదానించలేకపోతున్నాను.

"టక్... టక్... టక్" తలుపు మీద చప్పుడు.

వర్షంతోపాటు పోటీపడుతున్న గాలి తలుపు మీద చేస్తున్న చప్పుడనుకున్నాను. తలుపుమీద శబ్దం పెరిగింది. గాలి కాదు. రాత్రి పదకొండు గంటలయ్యింది. ఈ సమయంలో మిత్రులెవరూ రారు.

మళ్ళీ చప్పుడయ్యింది... మళ్ళీ మళ్ళీ...

"ఎవరూ ?" అనడిగితే జవాబులేదు.

తలుపు తీశాను. ఎదురుగా గుమ్మం అవతల ఒక ఆకృతి... ఖచ్చితంగా స్త్రీ... గాజుల గలగల... ఆకృతిలో కదలికలేదు. లైటువెయ్యాలని అప్పటిదాకా ఆలోచనేలేదు — వేశాను...

ఒక అడుగు ముందుకు వేశాను.

పద్దెనిమిది సంవత్సరాలుంటాయి. యవ్వనం తెచ్చిన అందం ...

మాసిన బట్టలు, తడిసిన జుట్టు, కూలి చేసుకునే పిల్లలా ఉంది.

శరీరమంతా తడిసింది. బట్టలు ఓడుతున్నాయి. జుట్టు నుంచి ధార కారుతోంది. మొహం మీద నుంచి కారే నీళ్ళను తుడుచుకుంటోంది. తనచుట్టూ తడిసిమడుగు అయ్యింది. చీర కట్టింది. తనది కాదు. జాకెట్ తన వయసుకు రెట్టింపు వయసు నాజూకు గలది. ఎవరో ధర్మదేవత రెండింటిని ఇచ్చి ఉంటుంది. యువతి వయసు కళ్ళకి కనిపిస్తుంది. ఆమె బట్టల వయసు మనసుకి కనిపిస్తుంది.

చెవులకి ఏవీ లేవు. చేతులకు చెరో పచ్చ గాజు ఉన్నాయి. వెలుతురులో నన్ను చూడగానే కళ్ళు తళుక్కుమన్నాయి. వాటిలో ఆశ పెట్టుకుని ఉంది. ఆమె ఎవరో నాకు తెలియదు...

"ఎవరు నువ్వు ?"

మొహంమీద నీళ్ళు తుడుచుకుంది.

"రెండు సంవత్సరాల క్రితం 'గంగి' అని ు ఇంట్లో పనిమనిషి చేసేది గుర్తుందాండీ ?" ుదుర్దాగా నావైపు చూసింది.

"అవును గంగి !"

"నేను గంగి కూతుర్నండి ... నా పేరు చంద్ర. నెల క్రితం మా అమ్మ చచ్చిపోయిం దండి. మా బాబు ఏనాడో పోయాడండి. తిండి, బట్ట జరగడం లేదండి. సుట్టాలెవరూ సేర నియ్యలేదండి. దిక్కు, దారి లేదండి. ఇంట్లో దాసిగా పనులు చేస్తానండి. ఇంత ముద్ద పెట్టి, ఇంట్లో ఉండనియ్యండి బాబూ !" అని రెండు చేతులు జోడించి నిటారుగా నుంచుంది.

చిర్నవ్వు నవ్వాను.

"ఇంటిలో పని చేస్తే ఎవరు పోషిస్తారు.. నీ పిచ్చిగాని ? ఏదో సామాన్య సంసారం కదా !"

"కాదు బాబూ ! మెతుకులెట్టి ఈ పంచన పడి ఉండనివ్వండి."

కంఠంలో ఆశ, బాధ ...

"అది మాత్రం కష్టంకాదూ ?"

"మెతుకులు, పంచ... నేనింకేవీ, అడగడం లేదండి. ఎవర్నడిగినా లేదు — లేదంటారు — పొమ్మంటారు — కారణం నాకు తెల్దండి."

"కారణం ? కారణం ఏమిటి ?" ఆమె కళ్ళల్లోకి చూశాను.

"కారణం—పడుసుదాన్ని కదండి — పంచకు రానివ్వరు."

పైకి అనలేదుగాని — ఆమె మాటలు మనసులో అనుకున్నాను. నాకు బాధగా అనిపించింది.

పాపం ! పడుచుదనం నేరమని పడుచుదే అంటోంది.

ఆడది పరపతి కాపాడుకోవాలంటే పడుచుదనం కాపాడుకోవాలి. పరపతితో నిమిత్తం లేకుండా పడుచుదనం కోరతారు కొంతమంది. నిదానించి ఆలోచిస్తే పరపతి — పరువం పరస్పరాశ్రయాలు — అవ్యక్తులకు దేని అర్థం దానిదే.

"మరొకచోట అడిగిచూడు." అప్రయత్నంగా అన్నాను.

"చెప్పకోకూడదుగాని చెప్పక తప్పదండి ... 'ఈ వయసులో మిలమిల మెరిసే కళ్ళతో ఇంకా మొగాణ్ణి చూడకుండానే ఉన్నావా ?' అన్నారొక అమ్మగారు."

"అరె — పాపం !"

"నిన్ను కొంపలో పెట్టుకుంటే మా ఆయన్ని కాయలేక సావాలి అన్నాదింకో అమ్మ."

"..............."

"వయసు తెచ్చిన వంకరలు నా తప్పా చెప్పండి — ఇలా నిందలు పట్టానికే పుట్టానా అయ్యా !" అని చంద్ర కంట తడిపెట్టింది. నాలో ఏదో ఆవేదన కలిగింది.

'ఎక్కడుండే మాంసం అక్కడ ఉంటే ఆడదాన్నిచూసి కంట్లోకారంపెట్టుకుంటారేం?' అని చలం వేసిన ప్రశ్న తళుక్కున మెరిసింది.

"మా అమ్మ మీ ఇంటో సాలాకాలం పని చేసింది. అప్పుడు నేను చిన్న పిల్లని — మీరు సాలా మంచోరు. ఏ పని, చెప్పినా చేస్తాను. మార్కెట్టు పని, పిల్లల పని, ఇంటి పని అన్నీ జేస్తా... వద్దనకండి బాబూ !" ఆందోళనగా అంది.

"సరేలే చేస్తావు... కాని మేం భరించాలి కదా !"

"వద్దనకండి బాబూ — వయసు, దాచుకోవాలి. దయ సూపించండి." వెనక్కి చూస్తూ అంది.

ఆడది— చిన్న వయస్కురాలు.. మాటల్లో హద్దుదాటి అడుగుతోంది. తన హద్దు తనకి తెలుసు. కష్టంలో ఎంత తెలివి, నిదానం ..! ఆదుర్దాలో అవగాహన జీవితం నేర్పుతుంది.

"నీ సమస్య అర్థమైంది... కాని నా ఇబ్బందులు నావి..అంచేత మరోచోట అడుగు.." సమస్యను తప్పించుకుంటున్నానని తెలుసు.

"ఎవర్ని అడగను ? రోడ్మీద క్రిష్ణా హోటల్లో పనికి రమ్మన్నాడా ముసలాడు. తిండి పెట్టి వందరూపాయలిస్తానన్నాడు. పని తక్కువన్నాడు. బట్టలు కూడా యిస్తానన్నాడు..."

నా చూపులు సందేహాస్పదంగా ఉన్నాయి.

"కొరకొర జూస్తాడు. అదంతా నా ఒంటి మీద ఆశే తప్ప నా ఆకలి మీద జాలికాదు..."

ఆమె నోరు తెరిచి కాక — మనసు తెరిచి మాట్లాడుతోంది.

"దొంగనవ్వు నవ్వుతాడు. అందులో విషం నాకు తెలుసు. సిగ్గిడిచి చెప్తున్నానని తప్పట్టకండి బాబూ ! ఒంగు తప్పించావంటే నా దగ్గర గుర్రప్పిల్లలా బతుకుతావు—' అన్నాడు. అక్కడ పని కెళ్ళమంటారా బాబూ !" వెక్కి వెక్కి ఏడుస్తోంది.

అంత చలిలోను నాకు ఉక్కబోస్తోంది.

వెళ్ళమని నేనెలా అంటాను — "వాళ్ళు వెధవలు — ద్రోహులు." అని మాత్రం అనగలిగాను.

"కాదు బాబూ— నా శరీరం ఎదవది— నా వయసు నాకు ద్రోహం చేస్తోంది."

"చూడు చంద్రా ! మా ఆవిడ పురిటికని పుట్టింటి కెళ్ళింది. ప్రస్తుతం హోటల్లో తింటూ, ఒంటరిగా ఉంటున్నాను. నాకు పని మనిషి అవసరం లేదు." సన్నగా అన్నాను.

"మీరు అందరి లాంటి వారు కాదు బాబూ! చెల్లెల్ని అనుకోండి, కూతుర్ని అనుకోండి — మానం దాచుకోడానికి మీ పంచన చేరిన అనాథననుకోండి. అమ్మగారొస్తే ఏవీ అనరు. నేనావిడ కాళ్ళట్టుకుంటాను."

మనసు వికావికలమైంది.

"ఆవిడ అంటుందని కాదు. ఆడది ఇంట లేనప్పుడు... ఒంటరిగా ఉంటూ— పని మనిషిని పెట్టుకుంటే..."

"ఊఁ... పెట్టుకుంటే..."

"... ... ..."

"చెప్పండి బాబూ !"

"ప్రపంచం ఏమనుకుంటుంది? పెళ్ళయిన వాడిని కదా— నా పరపతి, గౌరవం నేను చూసుకోవాలి కదా !"

"రెక్కలు లేని పక్షిని రక్షిస్తే ప్రమాదమంటారా ? అన్నీ తెలిసినవారు."

"లోకం అన్నీ సరిగా అర్థం చేసుకోదమ్మా..."

"అమ్మా అని ఇంతవరకూ ఎవరూ పిలవ లేదు బాబూ— నేను బలైపోతుంటే లోకానికి పట్టదు కాని— మీరు రక్షిస్తే తప్పదుతుందా అయ్యా !"

"చూడు చంద్రా ! మా ఆవిడను పుట్టింటి నుంచి రానియ్యి— అప్పుడు తప్పక పనిలో చేర్చుకుంటాను. అంతవరకూ ఆగాలి ... ఈలోగా ఓ పని చెయ్యి... యాభై రూపాయలు ఇస్తాను. ఎక్కడేనా బతుకు. చాలకపోతే మళ్ళీ యిస్తా— మా ఆవిడ వచ్చాక పనిలోకిరా !" అన్నాను.

"మీ డబ్బు నాకెందుకయ్యా ! పని చెయ్యకుండా తీసుకోను. పెద్ద పులులు పొంచి చూస్తున్నాయి—అదే నా భయం !" అంది.

నేను అనహాయుణ్ణి— నాకు మనసు ఉంది. కాని చిట్లి ముక్కలు ముక్కలుగా ఉంది. నా తప్పు నాకు తెలుసు. అయినా భయం — సంఘ భయం. లోకభీతి...

వార్ధక్యం

అదను చూసి
కాలం కాటేసింది
తన కసి తీర్చుకుంది
అదే అదనుగా
ముసలితనం ముసుగు కప్పింది
ముసి ముసిగా నవ్వుకుంది
యీ సందట్లో
యవ్వనం తప్పిపోయింది
దాన్ని వెతకటానికి
కళ్ళజోడు అవసరమైంది
ఈ తలమునకలలో
నా తల పండిపోయింది
నా తల వెంట్రుకలు
తెల్లపోయాయి !

— డా॥ పోతుకూచి వెంకటేశ్వర్లు

అమృతం కురిసిన రాత్రి

లోపలికి వెళ్లాను, మూడు పాత చీరలు, నాలుగు జాకెట్లు, రెండు వదిరూపాయల నోట్లు ఆమెకు చూపిస్తూ –

''ఇది తీసుకుని వెళ్ళు చంద్రా! మా ఆవిడ వచ్చాక తప్పక పనిలోకి తీసుకుంటాను. ఇంక ఇబ్బంది పెట్టకు...''

''డబ్బు, బట్టలు నన్ను కాపాడవయ్యా! శరీరం తగులడిన తర్వాత ఎందుకయ్యా ఇవి.''

బిక్కమొహం పెట్టింది. నిస్పృహ వెలికక్కుతోంది. నేనూ ఏం నిర్ణయించాలో తెలియని పరిస్థితిలో ఇరుక్కున్నాను. అది మరీ బాధగా ఉంది.

''అవి తీసుకుని వెళ్లు. నే చెప్పినట్టు చెయ్యి'' అని చటాలున తలుపేసేసి లోపలికి వచ్చేసాను. నా నిర్దయ నాకు స్పష్టంగా తెల్సింది. మంచంమీద వాలాను. మతి లేదు. మరుపురావడం లేదు.

నిదానంగా గోడమీదకి చూశాను.

''ఏం చేశావు?'' అన్నట్టు ప్రశ్నిస్తున్నాడు వివేకానందుడు.

''పిరికిపందవు'' అంటున్నాడు చలం.

''ఛీ! ఛీ!'' అన్నాడు శ్రీశ్రీ.

''మా న వు ని లో మానవత కొరత'' అంటున్నాడు రస్సెల్.

పటాల్లోంచి మాట్లాడుతున్నారు– మళ్ళీ పుస్తకం తీశాను. అమృతం కురిసిన రాత్రి కాదు– 'హాలాహలం కురిసిన రాత్రి.' వెళ్ళి తలుపు తీశాను. ఆశ్చర్యం.

చంద్ర అక్కడ లేదు. చీరలు, జాకెట్లు, రెండు పదకాయితాలు అక్కడే పడి ఉన్నాయి. నన్ను చూసి నవ్వుతున్నాయి.

చంద్ర కన్నీళ్లు వర్షం తాలూకు నీళ్ళలో కలిసి పోయాయనుకున్నాను.

*　　*　　*

రెండు సంవత్సరాలు గడిచాయి. ఆ వేళ రాణి రెండవ పుట్టినరోజు. పెద్ద ఎత్తున పార్టీ జరిగింది. రాణికి కొత్త గౌను, ముత్యాలహారం, చెవులకి రింగులు.

రాత్రి ఎనిమిది దాటింది. రవి పడుకున్నాడు. రాణి ఇంకా ఆడుతోంది– పడుకోమని చెప్తే పడుకోడం లేదు. భానుకి చిరుకోపం... వీధి తలుపుమీద టక్ టక్‌మని శబ్దం.

''ఎవళ్ళో ఒకళ్ళు – ఒక్క నిముషం ఉండనీయరు.'' భాను గదిలోంచి వాకిట్లోకి వెడుతూ అంది.

''హాయి అన్నది అందరికీ ఒకలా ఉండదు.'' అన్నాను.

వీధి తలుపు తీసిన చప్పుడయ్యింది. వచ్చిన మనిషి, భాను మాట్లాడుకున్నారు. నాకు వివరాలు తెలియలేదు.

''మిమ్మల్నే – ఇలారండి– ఈ అమ్మాయి మీతో మాట్లాడాలిట... ఒక్కసారి యిలావచ్చి ఈమెకు చెప్పేది చెప్పి పంపించండి.'' అని విసుగ్గా అంది.

నేను రాణిని భుజాన వేసుకుని వీధి తలుపు వైపు వెళ్ళాను.

''గాపకం ఉన్నానా అయ్యా!'' నిర్జీవంగా నవ్వుతూ అంది. తెల్లబోయాను

''గంగి కూతురు–చంద్రకదూ!'' అన్నాను.

''అవునండయ్యా!''

మరో నిముషం ఎవరూ మాట్లాడలేదు.

మనిషిలో జీవంలేదు. ఎముకలగూడు. వంటిఛాయ పోయింది. పీచు జుట్టు – నడుం వెదురుబద్దలా ఉంది. బట్టలు మాసికలతో ఉన్నాయి.

చేతితో బిడ్డడు – ఈ మాయ ప్రపంచం తెలియక కేరింతలు కొడుతున్నాడు. కిందకి దిగాలని వాడి ప్రయత్నం. వాణ్ణి ఆపలేక చంద్ర ఆయాసపడుతోంది.

''బాగున్నారా అయ్యగారూ!'' కాలానికి విలువనిచ్చే ప్రశ్న.

''ఆఁ... పెళ్ళి అయ్యిందా! మీ అబ్బాయా! చురుకైనవాడే!–'' అన్నాను.

''అవునండి. క్రిష్ణా లాడ్జిలో ఉద్యోగం చేసానండి.''

''నువ్వా – అరె!''

CHOICE

శబ్ద-దృశ్య
పరికరాలలో
ఒక గొప్ప పేరు

మీకు ఇష్టమైన ఫిల్మ్ స్టార్‌ని గుర్తించండి.
ఇదిగో "ఛాయిస్" సంస్థ వారి నుంచి మీకు అతి తేలికయిన పోటీ.
మీరు చేయవలసిందల్లా తెలుగు ఫిల్మ్‌లలో అత్యంత ప్రజాదరణ గల ఫిల్మ్ స్టార్ పేరు చెప్పడమే.
మొదటి బహుమతి విజేతకు 10 కేసెట్‌లు. రెండవ బహుమతి విజేతకు 6 కేసెట్‌లు. 3వ బహుమతి విజేతకు 4 కేసెట్‌లు లభిస్తాయి. డ్రా ద్వారా బహుమతులు యిస్తారు.
నిర్వహణదారుల నిర్ణయం తుది నిర్ణయం.
మీ ఎంట్రీలను, ప్రకటన వెలువడిన 20 రోజులలోగా పంపించండి

CHOICE INDIA, (　　　) P.B. 4514, DELHI-110024

Most Popular Film Star Male/Female ______/______

Name.　　Address.

Pin Code.

హార్సిలీహిల్స్ స్కూల్

హార్సిలీహిల్స్ పోస్టు, చిత్తూరు జిల్లా,
ఆంధ్రప్రదేశ్, పిన్ : 517329.

పబ్లిక్‌స్కూలు పద్ధతులపై ప్రెపరేటరి (4½ సం. లు) నుంచి X వ తరగతి వరకు నిర్వహించబడుచున్న ఇంగ్లీషు మీడియం రెసిడెన్షియల్ స్కూలు. న్యూఢిల్లీలోని ఐ.సి.ఎస్.ఇ. బోర్డుకు అనుబంధం చేయబడినది. 1984 – 85 కు అడ్మిషన్లు యివ్వబడును.
హార్సిలీహిల్సు మదనపల్లికి 27 కి.మీ. దూరములో 4200 అ. ఎత్తున పచ్చని వృక్షఛాయలలో, ఆరోగ్యకరమైన వాతావరణంలో నెలకొని యున్నది.

1984 జనవరి నుంచి మే వరకు 6 నెలల ప్రెపరేటరి ప్రోగ్రామ్ కూడ ఈ స్కూలులో నిర్వహించబడుతుంది. 1984 జూన్‌లో ఆయా తరగతులలో చేరడానికి సుశిక్షితమైన కోచింగ్‌కూడా అన్ని తరగతుల విద్యార్థులకు యివ్వబడును.

వివరములకోసం వ్రాయండి :

ఆర్. పి. సారథి, M.Sc., B.Ed.
ప్రిన్సిపాల్

"ఉద్యోగమని చెప్పి – నన్ను అమ్ముకున్నా నండి – అదో జైలండి."

నాకు నోటమాట రావడంలేదు. భానుకు మతిలేదు. వ్యక్తి, విషయం అర్థంకావడంలేదు. మా ఇద్దరికేసి మార్చి మార్చి చూస్తోంది.

"పెళ్ళి కాలేదా ?" అన్నాను.

"లేదండి ..."

"ఈ అబ్బాయి ...?"

"అబ్బాయి పుట్టడానికి పెళ్ళి అవ్వక్కర్లే దండి. ఏడాది క్రితం నా రక్తం, మాంసం పంచుకుని పుట్టాడండి."

"తండ్రి ...?"

"మా ఇద్దరికీ తెలియదండి ..." పిచ్చిగా నవ్వింది.

"అరెరె ... ఎంతపని జరిగింది ?" అనగలిగాను. భానుకు విపరీతమైన రోషం వచ్చింది. ముఖ కవళికలు మారిపోయాయి. పెగుల్చుకుని మాటలు బైట పడేటట్టున్నాయి.

"ఆవేళ వయసు దాచుకుందామని ఏడ్చాను. వయసు దోచుకున్నారు. అందుకు ఫలితం వీడే !" తలొంచుకుంది.

"బాధ పడకు."

చంద్ర బావురుమంది.

భాను ఉద్వేగం ఆపుకోలేకపోయింది.

"ఏయ్... ఎవరు నువ్వు –? ఎందుకిక్కడ ఈ గొడవ ?" అని తీక్షణంగా చూసింది.

"ఒక ఆడదాన్ని అమ్మా !"

"తెలుస్తూనే ఉంది వాలకం. బిడ్డని కందట– లాడ్జీలట– మొగాడు లేడట."

"మీరు అదురుష్టవంతులమ్మా – మీకున్నారు. నాకెవరూ లేకపోబట్టే నా బతుకు కాలిపోయింది –

అయ్యా ! ఆ నరకంలో బతకలేక పారి పోయొచ్చాను. అప్పుడు ఉండనిస్తే మానం దక్కేది– పోన్లెండి– ఇప్పుడు ఉండనిస్తే ప్రాణం దక్కుతుంది. ఆళ్ళ కంటబడితే సంపేత్తారు బాబూ !"

చంద్ర రోదిస్తోంది.

ఆమె రోదనలో సమస్త మానవజాతి రోదన నాకు వినిపిస్తోంది.

"చంద్రా ! ఫరవాలేదు – భయపడకు – ఇక్కడే ఉండు. తిండి బట్ట ఇస్తాం ..." అని అనగలిగాను.

"ఏవండీ– ఏవిటండీ– కొంపకి ఈ కొత్త తిప్పలేవిటి ? " అంది భాను.

"తిప్పలేవీలేవు – ఆమె ఆడది. ఆడదాని సమస్య ఆడదానికి అర్థం కావాలి– నువ్వు తినగా మిగిలిందైనా ఒక ముద్ద పెట్టు–నువ్ కట్టుకుని వదిలేసిన ఓ బట్ట ఇయ్యి– అదీ బతుకుతుంది. దాంతోపాటే పిల్లాడు బతుకుతాడు." అని వీధి తలుపు వేసేశాను...

భాను మాట్లాడలేదు.

ఆ రాత్రి మళ్లీ వర్షం కురిసింది. నాలుగు దిక్కులు ఏకమై ఏకధారగా కురిశాయి ... మెరుపులు, ఉరుములు... శబ్దాలు రొద ...

కిటికీలోంచి చూస్తున్నాను.

అది 'అమృతం కురిసిన రాత్రి.' ★